నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | గురువారం 12 సెప్టెంబర్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

వాంకిడి: లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆరు గ్యారెంటీలు ఎప్పుడిస్తరు?

రుణమాఫీపై ఆంక్షల పేరిట కాంగ్రెస్ సర్కారు మోసం ● ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, సెప్టెంబర్ 11: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల పథకాలను ఇంకెప్పుడు అమలు చేస్తారని కాంగ్రెస్ సర్కారును ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశ్నించారు. బుధవారం వాంకిడి తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజ్ అలీ అధ్యక్షతన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలంలోని 62 మంది లబ్ధిదారులకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తీసుకురావడంతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆడ పిల్లల పెండ్లిల భారం తగ్గిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ పథకాల అమలు చేయడంలో జాప్యం చేస్తున్నదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు, దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీఏసీసీ చైర్మన్ జబోరే పెంటు, మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, నాయకులు దీపక్ ముండే, ఆర్ఐ మాజీద్, తహసీల్ కార్యాలయ సిబ్బంది, కల్యాణలక్ష్మి లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

చెక్కులతో పాటు బంగారం ఇవ్వాలి

కెరమెరి/ఆసిఫాబాద్ టాన్, సెప్టెంబర్ 11: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. కెరమెరి మండల పరిషత్ కార్యాలయంలో 51 మంది లబ్ధిదారులు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలానికి చెందిన 129 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.వేర్వేరు కార్యక్రమాల్లో కెరమెరి తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావు, ఎంపీడీవో మహ్మద్ అమ్జద్ పాషా, మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, మాజీ జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, మాజీ వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం, నాయకులు కుమ్రం భీంరావ్, జగన్నాథ్‌రావ్, దందురావ్, ఆసిఫాబాద్ తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ సర్పంచులు భీమేశ్, బాబురావు, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రవీందర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాలెన్నో!

అనధికారికంగా రెండెకరాలు ఓ వర్గానికి సెటిల్‌మెంట్

- 30 గుంటల స్థలం మరో పెద్ద మనిషి ధారాదత్తం
- ఇంకా కోర్టు కేసుల్లో ఉండిపోయిన కొంత భూమి
- విచారణలో విషయాలన్నీ వెలుగులోకి వచ్చే అవకాశం
- సమయం కావాలని అడిగి.. హడావుడిగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయిస్తున్న వైనం

సర్వే నంబర్ 42లో శరవేగంగా సాగుతున్న టీఎన్జీవోల ఇళ్ల నిర్మాణాలు

మంచిర్యాల, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం(టీఎన్జీవో) హౌసింగ్ సొసైటీలో అక్రమాల బాగోతం బయటపడుతున్నది. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 42 సర్వే నంబర్‌లో ఈ సొసైటీకి 32 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. 2010లో 350 మంది ఉద్యోగులకు ప్లాట్లు కేటాయిస్తూ అప్పటి తహసీల్దార్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేశారు. దీంతో కొందరు ఇదే భూమిని ప్రభుత్వం గతంలో తమకు కేటాయించిందంటూ కోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో కోర్టు నుంచి తొమ్మిదెకరాలకు క్లీయరెన్స్ రావడంతో ఫస్ట్ ఫేస్‌లో కొంత మంది టీఎన్‌జీవోలు ఇండ్లు కట్టుకున్నారు. ప్రస్తుతం రెండో దశలో 72 మంది ఇండ్లు కట్టుకుంటున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. 2010లో ఉద్యోగులకు కేటాయించిన ప్లాట్ల సీరియల్ నంబర్ల ప్రకారం కాకుండా రీ డిజైన్ పేరిట ఇష్టారాజ్యంగా ప్లాట్లను కేటాయిస్తున్నారు. దీంతో ఒక ఉద్యోగికి కేటాయించిన సీరియల్ నంబర్ ప్లాట్‌లో మరొక ఉద్యోగి వచ్చి ఇల్లు కడుతున్నాడని రిటైర్డ్ టీఎన్జీవోలు ఆరోపిస్తున్నారు. న్యాయంగా ఎవరికీ కేటాయించిన ప్లాట్ నంబర్ వారికి ఇవ్వకుండా ఎవరైతే బిల్డర్‌కు రూ.5 లక్షలు ఇచ్చారో వారికి ఇదే నీ ప్లాట్ అంటూ చూపిస్తున్నారు తప్పితే.. వాస్తవంగా ఆ ప్లాట్ తనదో కాదో ఇల్లు నిర్మిస్తున్న ఉద్యోగికి కూడా క్లారిటీ లేదు. నిబంధనల ప్రకారం ఒక్కో ఉద్యోగికి ప్రభుత్వం 175 స్క్వేర్ ఫీట్ల చొప్పున ప్లాట్లు కేటాయించింది. కానీ.. గతంలో టీఎన్‌జీవోలో పని చేసి ఇప్పుడు టీజీవోలో కీలక పదవిలో ఉన్న ఓ ఉద్యోగి, టీఎన్‌జీవో మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత కార్యదర్శి, టీఎన్‌జీవో కానీ ఓ ఎన్‌జీవో అధికారులు మాత్రం 175 స్క్వేర్ ఫీట్ల కంటే ఎక్కువ స్థలంలో ఇల్లు కుట్టుకున్నారు. గవర్నమెంట్ 175 గజాలు ఇస్తే 40 గజాల నుంచి 50 గజాల అదనపు ల్యాండ్ ఆక్రమించుకుని ఇండ్లు కట్టుకున్నారని తోటి ఉద్యోగులే మండిపడుతున్నారు. బిల్డర్‌కు రూ.5 లక్షలు, డెవలప్‌మెంట్ చార్జి లక్ష రూపాయలు, ఎన్‌వోసీకి రూ.30 వేలు, మున్సిపాలిటీలో ఇంటి పర్మిషన్‌కు రూ.30 వేల చొప్పున ఎవరైతే డబ్బులు చెల్లిస్తారో వారికే ప్లాట్లు కేటాయిస్తున్నారంటూ.. హౌసింగ్ సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ రిటైర్డ్ టీఎన్‌జీవో ఉద్యోగులు సీసీఎల్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎల్ఏ కలెక్టర్‌ను నివేదిక కోరింది. ఈ మేరకు కలెక్టర్ జిల్లా సహకార శాఖ అధికారి సంజీవరెడ్డిని అడిట్ నిర్వహించి నివేదిక సమర్పించాలంటూ ఆదేశించారు.

175 స్క్వేర్ ఫీట్ల కంటే ఎక్కువ స్థలంలో ఓ మాజీ టీఎన్జీవో లీడర్ కట్టిన ఇల్లు.. దీని చుట్టూ పక్కల ఇలాంటివి మరో మూడు ఇళ్లు ఉన్నాయి

THE HON'BLE SRI JUSTICE ABHINAND KUMAR SHAVILI AND THE HON'BLE SRI JUSTICE ANIL KUMAR JUKANTI
WRIT APPEAL Nos.910, 912 and 925 OF 2023
COMMON JUDGMENT: (Per the Hon'ble Sri Justice Abhinand Kumar Shavili)
All these Writ Appeals are being disposed of by way of this common judgment, since the issue involved in all the Writ Appeals is one and the same.
2. Heard Sri Goda Shiva, learned Senior Counsel representing Smt. Goda Ramalakshmi, counsel for the appellants on record in W.A.No.910 of 2023, Sri G.Vidya Sagar, learned Senior Counsel representing Sri G.S.Pruveen, counsel for the appellants on record in W.A.No.912 of 2023, Sri P.Sri Harsha Reddy, learned counsel for appellants in W.A.No.925 of 2023, Sri D.Y.L.N.Charyulu, learned counsel for the 1st respondent and Sri B.A.Prakash Reddy, learned counsel for the 2nd respondent in all the Writ Appeals.

సెటిల్మెంట్లు చేసి భూమిని ధారాదత్తం చేస్తున్న టీఎన్జీవోలు

టీఎన్‌జీవోలు హౌసింగ్ సొసైటీకి కేర్ టేకర్‌లు మాత్రమే.. కానీ.. సర్వే నంబర్ 42కి తామే పట్టాదారులమన్నచందంగా వ్యవహరిస్తుండడం అనేక విమర్శలకు తావిస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకోవడం చేతకాక కోర్టుల్లో కేసులు వేసిన వారందరికీ సెటిల్మెంట్ చేస్తూ భూములను ధారాదత్తం చేశారు. ప్రభుత్వ భూమిని సెటిల్మెంట్ చేసి వేరే వారికి అప్పగించే అధికారం టీఎన్జీవోలకు ఎవరిచ్చారు అనేది ఇక్కడ అర్థంకాకుండా పోయింది. టీఎన్జీవోలకు ఇచ్చిన భూమి మాకు ప్రభుత్వం అసైన్ చేసిందంటూ ఓ వర్గానికి చెందిన వ్యక్తులు కోర్టులో కేసు వేశారు. అది ఎంతకీ తేలకపోవడంతో హడావుడిగా ఓ పెద్దమనిషిని మధ్యవర్తిగా పెట్టి రెండెకరాల భూమికి సెటిల్మెంట్‌లో భాగంగా ఆ వర్గానికి టీఎన్జీవోలు కట్టబెట్టారు. ఆ భూమిని వారు వేరే వారికి విక్రయించినట్లు తెలుస్తున్నది. ఇది పూర్తిగా ఇల్లీగల్ అయినప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ రెండు ఎకరాల్లో చేస్తున్న ఇండ్ల నిర్మాణాలను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు, ఆ పంచాయతీ కొలిక్కి రాకుండానే 72 టీఎన్జీవోలకు ఇండ్లు కట్టుకునేందుకు పర్మిషన్ ఎలా ఇచ్చారు అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకపోతే ఎవరైతే ఈ రెండెకరాల సెటిల్మెంట్‌లో కీలకంగా వ్యవహరించిన ఆ పెద్ద మనిషిని 30 గుంటల టీఎన్జీవో స్థలాన్ని ఆక్రమించుకుని తన భూమిలో కలుపుకున్నట్లు మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. ఆక్రమించుకున్న భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకోగా.. ఆ భూమిని సర్వే చేసిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు రెండు రోజులు క్రితం కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి అది ప్రభుత్వ భూమి అని, టీఎన్జీవోలకు కేటాయించిన భూమి అని తేల్చారు. ఇప్పటికైనా టీఎన్జీవోలు ఆ భూమిలో పొజిషన్ తీసుకోవాలని చెప్తున్నారు. ఆ రెండెకరాలు, ఈ 30 గుంటలు సెటిల్మెంట్‌లో టీఎన్జీవో అధ్యక్షుడు కీలకంగా వ్యవహరించారని, అందుకే ఆ పెద్ద మనిషినే బిల్డర్‌గా పెట్టి ఒక్కో ప్లాట్‌పై రూ.5లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రెండెకరాల 30 గంటలతోపాటు మరో ఐదున్నర ఎకరాలు కోర్టు కేసులో ఉంది. ఓ సింగరేణి లీడర్ పక్క సర్వే నంబర్ 40 వేసుకొని వచ్చి సర్వే నంబర్ 42లో టీఎన్జీవోల భూమిని కబ్జా చేసి ఐదు అంతస్తుల భారీ భవనం కట్టారు. ఈ చిక్కులన్నింటికీ కారణం టీఎన్జీవో పాలకవర్గమే అంటూ.. కాపాడుకోవాల్సిన భూమిని అక్రమార్కుల పాలు చేశారంటూ రిటైర్డ్ టీఎన్జీవో ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

అక్రమాలు జరగలేదు..

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాలు జరగలేదు. కొందరు రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు ఇచ్చిన ఫ్లాట్లు కలెక్టరేట్ రోడ్‌లో పోయాయి. వాటికి ప్రత్యామ్నాయంగా మరోచోట ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఫ్లాట్స్ రావనే భయంతో ఇదంతా చేస్తున్నారు. కొందరు లీడర్లకు 175 స్క్వేర్ ఫిట్స్ కంటే ఎక్కువ స్థలంలో ఇండ్లు కట్టుకున్నది నిజమే. అప్పుడు నేను అధ్యక్షుడిగా లేను. ఎంక్వైరీలో అది నిజమని తేలితే ఏం చేయాలో ప్రభుత్వం చూసుకుంటుంది. 350 మంది పాత వారికి తప్ప కొత్త వారికి ఎవరికీ ప్లాట్లు ఇవ్వలేదు. షోకాజ్ నోటీసుకు వారం రోజుల సమయం అడిగాం. కచ్చితంగా సహకరిస్తాం. **- శ్రీహరి, టీఎన్జీవో, అధ్యక్షుడు**

సమయం వెనుక కారణం ఏంటి..

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాలంటూ వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి డీసీవో సంజీవరెడ్డి ఎంక్వైరీ మొదలుపెట్టారు. మొత్తంగా 17 అంశాలపై వివరణ ఇవ్వాలంటూ టీఎన్జీవో అధ్యక్షుడు శ్రీహరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా.. నోటీసుకు వివరణ ఇచ్చేందుకు అధ్యక్షుడు వారం రోజుల సమయం అడిగినట్లు తెలిసింది. ఫ్లాట్‌లను సీరియల్ నంబర్స్ ప్రకారం కేటాయించారా.. ఎలా కేటాయించారు. హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహిస్తున్నారా లేదా ఆడిట్ చేస్తున్నారా లేదా.. డబ్బులు వసూలు చేసింది నిజమేనా ఇలా వివిధ అంశాలపై అధ్యక్షుడిని రికార్డులు సడ్మిట్ చేయాలని కోరినట్లు డీసీవో చెప్పారు. దీనికి వారం రోజుల సమయం అడిగారని, మేం మూడు రోజుల్లో ఇవ్వాలని చెప్పాలని డీసీవో తెలిపారు. టీఎన్జీవో అధ్యక్షుడు సమయం అడగడం వెనక ఆంతర్యం ఇప్పటికే ప్రారంభించి పూర్తయ్యే దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం అని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఒకటి, రెండు ఇండ్ల నిర్మాణాలు పూర్తికాగా, వారం పది రోజుల్లోనే కొన్ని ఇండ్లపై సెకండ్ ఫ్లోర్ కోసం స్లాబ్‌లు వేశారు. ఈ ఇండ్లన్నీ కూడా టీఎన్జీవోలో కీలక లీడర్లవి అని చెప్తున్నారు. ప్రభుత్వం ఎంక్వైరీకి ఆదేశించినప్పటికీ ఆగకుండా వేగంగా నిర్మాణాలు చేస్తూ పోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంక్వైరీ అయ్యి నిజానిజాలు బయటికి వచ్చే వరకు ఆగాలని కొందరు టీఎన్జీవోలే డిమాండ్ చేస్తున్నారు. కట్టిన ఇండ్లను కూల్చేసైనా సరే సీరియల్ నంబర్ల ప్రకారం ప్లాట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. అదే జరిగితే ఇప్పుడు హడావుడిగా కడుతున్న నిర్మాణాలను కూల్చేయక తప్పదా? అని ఇండ్లు కట్టుకుంటున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఫ్లాట్‌ల కోసం రూ.6.50 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు ఇచ్చుకున్నామని, ఇప్పుడు అవి ఉంటాయో లేదో అని భయమేస్తుందని వాపోతున్నారు.

అటవీ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

అమరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎఫ్‌వో

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 11: అడవుల సంరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ అమరులైన ఉద్యోగులు, అధికారుల త్యాగం వెలకట్టలేనిదని మంచిర్యాల డీఎఫ్‌వో శివ్ ఆశీష్ సింగ్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మంచిర్యాల అటవీశాఖ అధికారులు, సిబ్బంది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణలో భాగంగా ప్రాణాలర్పించిన అటవీ అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ అడవులను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమని పిలుపునిచ్చారు. అనంతరం వారిని స్మరించుకుంటూ మంచిర్యాల ఐబీ చౌరస్తా నుంచి జిల్లా అటవీ అధికారి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ తీశారు. మంచిర్యాల ఎఫ్‌డీవో సర్వేశ్వర్, ప్లైయింగ్‌స్క్వాడ్ ఎఫ్‌డీవో వేణుబాబు, అటవీ క్షేత్రాధికారి జీ.రత్నాకర్ రావు, లక్షెట్టిపేట ఎఫ్ఆర్వో సుభాష్, ఎఫ్ఏస్వో, ఎఫ్‌బీవో, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 11: లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, అధికారులతో పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. రహదారులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ, ఆయా కార్యకర్తల సమన్వయంతో ఇంటింటా సర్వే చేపట్టి జ్వర అనుమానితులను గుర్తించి వైద్య సేవలు అందజేస్తూ తగు చర్యలు తీసుకోవాలన్నారు.

పులి ఎక్కడ..?

● పది రోజుల క్రితం ఏజెన్సీలో హల్‌చల్ ● ఇప్పటికీ దొరకని ఆచూకీ! ● పులి జాడ గుర్తించడంలో శ్రద్ధచూపని అటవీ శాఖ

సాంగ్వీ ప్రాంతంలో పులి అడుగులను గుర్తిస్తున్న అటవీ అధికారులు (ఫైల్)

గుర్తించిన పాదముద్రలు

కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/ కెరమెరి, సెప్టెంబర్ 11 : పది రోజుల క్రితం వరకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీలోని కెరమెరి, ఆసిఫాబాద్, తిర్యాణి మండలాల్లో గ్రామాలకు సమీపాల్లో సంచరిస్తూ, పశువులపై దాడులు చేస్తూ హల్‌చల్ చేసిన పులి ఆచూకీ పది రోజులుగా తెలియడం లేదు. గ్రామాలకు సమీపంలోనే తిరుగుతూ పశువులపై దాడులు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేసిన పులిపై నిఘావేసి ట్రాక్ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అటవీ అధికారులు పులి జాడను కనిపెట్టడంలో శ్రద్ధ చూపడం లేదని తెలుస్తున్నది. అటవీ సమీపంలోని చేలల్లో రైతులకు పులి కనిపించినా, పశువులపై దాడులు చేసినా హడావిడి చేసే అటవీ అధికారులు పది రోజులుగా పులి ఎక్కడ సంచరిస్తున్నదనే విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలంలోని పరందోలి, ముగ్ధంగూడా, దేవాపూర్, బోరిలాల్‌గూడా గ్రామాల సమీపంలోని పంట చేలలో పది రోజుల క్రితం వరకు సంచరించింది. ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న అటవీ అధికారులు పులి అడుగులను కూడా గుర్తించారు. పులిని ట్రాక్ చేసేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పులిని ట్రాక్ చేయలేకపోయారు. ఆ తర్వాత తిర్యాణి సమీపంలోని అటవీ ప్రాంతాల్లో పులిసంచరిస్తున్నట్లు ఆచూకీ కనుగొన్నారు. అక్కడి నుంచి కవ్వాల్ అడవుల వైపు వెళ్లినట్లుగా.. మళ్లీ తిరిగి జిల్లాలోని కెరమెరిలోని సరిహద్దు అటవీ ప్రాంతాలకు వచ్చినట్లు పులి అడుగు జాడలను బట్టి గుర్తించారు. చివరగా ఆగస్టు 30న సాంగ్వీ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు గుర్తించిన అధికారులు ఆ తర్వాత పులి ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించలేకపోయారు. కెరమెరిలోని సరిహద్దు గ్రామాలైన పరందోళి, దేవాపూర్, బోరిలాల్ గూడ అటవీ ప్రాంతాల గుండా మహారాష్ట్రలోకి వెళ్లిపోయిందా ? లేక జిల్లాలోనే సంచరిస్తుందా ? అనే విషయంపై నిర్ధారణకు రాకుండానే పులి సంచారంపై అన్వేషణ ఆపేసినట్లుగా తెలుస్తున్నది.

ఆగస్టు చివరి వారంలో కనిపించిన పులి

ఆగస్టులో జిల్లా కేంద్రానికి సమీపంలోని జనావాసాలకు దగ్గర పులి సంచరిస్తుండడం ప్రజల్లో ఆందోళన కలిగించింది. కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ అటవీ ప్రాంతంలో సంచరించిన పులి ఆ తర్వాత ఆసిఫాబాద్ మండలంలోని గుండి, గోవిందాపూర్ అటవీ ప్రాంతంలో పర్యటించింది. తమ పంట చేళ్లలో పులి అడుగులను గుర్తించి రైతులు అటవీ అధికారులకు సమాచారమివ్వడంతో పులి అడుగుజాడలను నిర్ధారించారు. మరుసటి రోజు తిర్యాణి అటవీలో పర్యటించిన పులి చిర్రకుంట సమీపంలో ఆవుపై దాడి చేసింది. పులి ఆచూకీ తెలుసుకునేందుకు రంగంలోకి దిగిన అటవీ అధికారులు జిల్లా కేందానికి ఆనుకొని ఉన్న అడవులతోపాటు కెరమెరి, తిర్యాణి అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పులి అడుగుల కోసం గాలించారు. చివరి సారిగా పరందోళి, దేవాపూర్, బోరిలాల్‌గూడా అడవుల్లో ఆగస్టు చివరి వారంలో సంచరించినట్లుగా గుర్తించారు. ఆ తర్వాత ఆ పులి ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

సిద్ధికాస, శంకర్ లొద్ది ప్రాంతంలో సంచారం

కెరమెరి మండలంలోని సరిహద్దు గ్రామాల్లో సంచరించిన పులి సిద్ధికాస లేక శంకర్ లొద్ది అడవుల్లోని గుహ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు భావిస్తున్నాం. కెరమెరిలోని మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలైన పరందోళి, దేవాపూర్, బోరిలాల్‌గూడా సమీపంలోని చేలల్లో సంచరించిన పులి చివరి సారిగా సాంగ్వీ-కేలికే గ్రామాల సమీపంలో కనిపించింది. ఆ తర్వాత పులి జాడ తెలియలేదు. సిద్ధికాస, శంకర్‌లొద్ది అటవీ ప్రాంతాల్లోని గుహల్లో పులి ఉన్నట్లు భావిస్తున్నాం. పులిపై నిఘా నిరంతరం కొనసాగుతున్నది. అటవీ ప్రాంత సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-ఎఫ్ఆర్వో సయ్యద్ మజారొద్దీన్

సీఆర్టీల కౌన్సెలింగ్‌లో లోపాలు

● 'నమస్తే'కు స్పందన

- గుర్తించిన ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
- రెండు రోజుల్లో మరోసారి కౌన్సెలింగ్ తేదీల ప్రకటన
- డీటీడీవో వ్యవహారశైలిపై కలెక్టర్ ఆగ్రహం
- మంగళ వారం రాత్రి దాకా ఎదురు చూసి ఐటీడీఏ పీవోకు సిఫార్సు
- 'గిరి విద్య అస్తవ్యస్తం'పై నమస్తే కథనానికి స్పందించిన అధికారులు

ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయానికి వచ్చిన బాధిత సీఆర్టీలు

మంచిర్యాల, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యాల జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్(సీఆర్టీలు) ట్రాన్స్‌ఫర్లలో లోపాలు జరిగినట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా గుర్తించారు. సీనియార్టీ లిస్టు, కౌన్సెలింగ్‌లో లోపాలు ఉన్నందున మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. రెండు రోజుల్లో కౌన్సెలింగ్ తేదీని ప్రకటిస్తామని అప్పటి వరకు సీఆర్టీలు ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలలకే వెళ్లాలని పీవో నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయి. 'గిరివిద్య అస్తవ్యస్తం' శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. సీఆర్‌టీల ట్రాన్స్‌ఫర్లలో అక్రమాలకు పాల్పడ్డారని, గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఏసీఎంవోనే ఇందుకు కారణమని ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' సమగ్ర కథనం ప్రచురించడంతో పీవో స్వయంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డీటీడీవో) గంగారం, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏసీఎంవోతో పాటు ట్రాన్స్‌ఫర్లలో అన్యాయం జరిగిందని ధర్నా చేసిన సీఆర్‌టీలను ఉట్నూర్‌లోని పీవో కార్యాలయానికి పిలిపించుకున్నారు. స్వయంగా ఉద్యోగులు, అధికారులతో మాట్లాడిన అనంతరం లోపాలు జరిగినట్లు గుర్తించారు. అందరికీ న్యాయం చేసేలా రెండు రోజుల్లో కౌన్సెలింగ్ తేదీలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు పాత పాఠశాలల్లోనే పని చేయాలని సూచించారు. ఇదిలా ఉంటే బుధవారం ఉపాధ్యాయులు ధర్నా నేపథ్యంలో కలెక్టర్ కుమార్ దీపక్ డీటీడీవో గంగారాంకు ఫోన్ చేసి ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించిన ఫైల్ తీసుకురావాలని ఆదేశించారు. ఉదయం 11.30 గంటలకు కలెక్టర్ ఫోన్ చేసి చెప్పి..సాయంత్రం 6.30 గంటల వరకు వెయిట్ చేసినా డీటీడీవో రాలేదని తెలిసింది. దీంతో బాధితులను చాంబర్‌లోకి పిలిపించుకున్న కలెక్టర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాతో ఫోన్‌లో మాట్లాడి జరిగిన విషయాన్ని చెప్పారు. రేపు అందరినీ పిలిపించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ క్రమంలో డీటీడీవో పనితీరు ఏం బాగోలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. కలెక్టర్ సార్ పిలిచినా రాని జిల్లా అధికారిని ఎవరినీ చూడలేదంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారు. ట్రాన్స్‌ఫర్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన డీటీడీవోతో పాటు ఏసీఎంవోపైనా చర్యలు తీసుకుంటామని పీవో చెప్పినట్లు బాధిత ఉపాధ్యాయులు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 11: పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులు, సిబ్బందిని మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ ఆదేశించారు. పాతమంచిర్యాల పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పీహెచ్‌సీలో సిబ్బంది వైద్యాధికారితో సర్వే కార్యక్రమం